# CCE PR

ಕರ್ನಾಟಕ ಪ್ರೌಢ ಶಿಕ್ಷಣ ಪರೀಕ್ಷಾ ಮಂಡಳಿ, ಮಲ್ಲೇಶ್ವರಂ, ಬೆಂಗಳೂರು – 560 003

**KARNATAKA SECONDARY EDUCATION EXAMINATION BOARD, MALLESWARAM, BANGALORE – 560 003**

ಎಸ್.ಎಸ್.ಎಲ್.ಸಿ. ಪರೀಕ್ಷೆ, ಜೂನ್, 2017

**S. S. L. C. EXAMINATION, JUNE, 2017**

## ಮಾದರಿ ಉತ್ತರಗಳು

## MODEL ANSWERS

ದಿನಾಂಕ : 15. 06. 2017 ] ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : **04-L**

Date : 15. 06. 2017 ] CODE No. : **04-L**

## ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ — ತೆಲುಗು

## Subject : First Language — TELUGU

(ಹೊಸ ಪಠ್ಯಕ್ರಮ / New Syllabus)

(ಪುನರಾವರ್ತಿತ ಖಾಸಗಿ ಅಭ್ಯರ್ಥಿ / Private Repeater)

[ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 125

[ Max. Marks : 125

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | భాగ - ఎ<br>(గద్య, పద్య) | |
| | ఒక వాక్యములో జవాబులు రాయండి : | 16 × 1 = 16 |
| 1. | బ్రహ్మపుత్రి పంపాదేవి. | |
| 2. | చీకట్లు కోకిలములె ఎచ్చోట కూయునో అచ్చట మధుమాసం అవతరిస్తుంది. | |
| 3. | కుంతీదేవి పరాక్రమవంతులైన కుమారులను కన్నది. | |
| 4. | ఇంద్రుడు శ్రీకృష్ణునితో మొరపెట్టుకున్నాడు. | |
| 5. | శకుంతల పెంపుడు తండ్రి కణ్వుడు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 6. | ప్రేమతో పెంచిన శకుంతలపె తనకున్న ప్రేమపాశాన్ని తెంచుకోలేక పోయాడు. | |
| 7. | సంయోగిత, బనారసీలాల్ చావ్లాలు ఆమె తల్లిదండ్రులు. | |
| 8. | రాముది చాలా క్లిష్టపరిస్థితి. | |
| 9. | రేపుమీద చూపు యువతకు వున్నది. | |
| 10. | సామెతలు రెండు విధాలుగా వర్గీకరింపవచ్చును 1. జనప్రియ సామెతలు 2. గ్రంథస్థ సామెతలు. | |
| 11. | కంబారగారికి అతని సమగ్ర రచనలకు జ్ఞానపీఠ ప్రశస్తి లభించినది. | |
| 12. | ఇంద్రియ నిగ్రహము, సంతృప్తి, సక్రమ జీవన విధానమును ఎవ్వడలవఱచుకొనునో వాడే మితవ్యయము పాటింపగలడు. | |
| 13. | కోడికూత రెతును మేలు కొలిపే అలారం గడియారం. | |
| 14. | ఈ ప్రపంచములో నిస్స్వార్థ జీవులు తల్లితండ్రులు. | |
| 15. | ధృతరాష్ట్రుని తమ్ముడు పాండురాజు. | |
| 16. | త్రిజట సీతాదేవి దుఃఖాన్ని చూడలేక ప్రక్కకు తొలగి దూరంగా నిద్రించింది. | |
| | ***మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి :*** | 16 × 2 = 32 |
| 17. | కల్పనా చావ్లా 'నాసా' నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ సంస్థలో అమెరికాలో అంతరిక్షయాత్రికురాలిగా శిక్షణ పొందారు. | |
| 18. | స్వయం ఉపాధి విధానంలో మొదటి దశ ఆదాయం ఈ దశలో వ్యక్తులు తమ పరిధిలో ఆదాయాన్ని ఉత్పత్తి చేసుకొంటారు. ఇందుకోసం కొంత సమయాన్ని వెచ్చించడమో లేదా తాత్కాలిక ప్రాతిపదికపె పని చేయడమో జరుగుతుంది. ఉదా.: ఒక వ్యక్తి తన మిగులు బాటు సొమ్మును బ్యాంక్‌లో ఫిక్స్ డిపాజిట్ చేసి ఆయినా, లేదా చిట్‌ఫండ్‌లో వేసి అయినా వడ్డీని పొందగలుగుతాడు. ఇలా సొమ్మును వృద్ధిని చేసుకొనుటే ఆదాయ సేకరణ. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 19. | యువకుల మనస్తత్వాన్ని తీర్చిదిద్దటంలో ఎంతో బాధ్యత వహించాలి. కవులు, కళాకారులు అశ్లీల సాహిత్యాన్ని ప్రతిఘటించాలి. ఈ విధంగా కవులు, కళాకారులు ప్రపంచ వ్యాప్తముగా సాహిత్యాన్ని ప్రతిఘటించాలి. | |
| 20. | ప్రపంచంలో ఎంతోమంది సామెతల్ని సేకరించి సంకలనాలను ప్రచురించారు. గ్రామ సామెతల్ని సేకరించిన అరిస్టాటిల్ ప్రపంచంలోనే మొట్టమొదట శాస్త్రీయ సంకలనకారుడని ప్రఖ్యాతిచెందాడు. | |
| 21. | కంబార రచనలు ఆంగ్లం, హిందీ, మరాఠీ, తెలుగు, తమిళం,, కొంకొణి, పంజాబి, మలయాళం, మొదలెన అనేక భారతీయ భాషలలోనికి అనువదింపబడ్డాయి. | |
| 22. | వృద్ధమాతాపితలు తమ సంతానానికి దారి ఏర్పరచటానికి ఏన్నోకష్టాలు పడి దారిచూపుతారు. తమకు మాత్రం ఏదారి లేక జీవన సంధ్యలో చిక్కుకుంటారు. తమకు మాత్రం ఏదారిలేక జీవన సంధ్యలో బిక్కు బిక్కు మంటూ కాటికే మాబ్రతుకు అన్నట్లు విలపించే అభాగ్యులు వీరు. వికటించిన మానవ నాగరికతా సభ్యతా సంస్కారాలకు నిలువెత్తు సాక్ష్యాలు వీరు. | |
| 23. | కర్ణుడు తన తల్లితో ఓ తల్లీ! నీవు మహాపరాక్రమ వంతులెన కుమారులను కన్న క్షత్రియ మాతవు. పాండురాజగారి దేవేరివి. అర్జునుని కన్నతల్లివి. మీరే నాపూజనీయురాలెన నాతల్లిగారుమీ పాదాలకు నమస్కారాలు అన్నాడు. | |
| 24. | గంగాస్నానం పాపాలను పోగొడుతుంది. అదే విధంగా తుంగాపానం కూడా పాపాలను పోగొడుతుంది. ఈ విధంగా రెండూ సమాన గౌరవాలను పొందాయి. | |
| 25. | చంద్రముఖి ముఖంమీద కస్తూరి బొట్టు పెట్టాయి నల్లని వంకరల ముంగురులు కలిగిన స్త్రీ కను బొమ్మలనే విల్లుకు బాణాన్ని తొడిగాయి. కలువ కంటి కనురెప్పల మీద వాలాయి. లేడి కన్నుల వంటి కన్నులు కలిగిన స్త్రీ బంగారు చెక్కిలి మీద అగరు చుక్కను పెట్టాయి. ఈ విధముగా చీకట్లు లోకానికి అందాన్ని గూర్చాయి. | |
| 26. | రెతులకు ప్రత్యేకమెన వినోద విలాసములతో పాటు ఆటలుకూడ ఎన్నియోకలవు. పులిజూదము పల్లెటూరి రెతు కుటుంబమువారు మక్కువతో ఆదరించెడి ఆట. పాచికలాట, చదరంగం, పచ్చీసు, కోడి పందెములు, ఎడ్ల పందెములు మొదలెన ఆటలు రెతుకు ప్రియమెన ఆటలు. | |
| 27. | కంబార ఎం.ఎ. విద్యాభ్యాసం పూర్తయిన తర్వాత బెళగావిలోని లింగరాజు కళాశాలలో ఉపన్యాస వృత్తిని చేపట్టారు. తురువాత ఉడుపి, సాగరలలో వృత్తిని | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | కొనసాగించారు. కొద్దికాలం చికాగో విశ్వవిద్యాలయంలో ఉద్యోగం చేశారు. పిమ్మట స్వదేశం వచ్చి బెంగళూరు విశ్వవిద్యాలయంలో దాదాపు రెండున్నర దశాబ్దాల పాటు ఆచార్య పదవిని నిర్వహించారు. | |
| 28. | సూరన కవితలోగల లక్షణాలు చలువగల వెన్నెలకు సౌరభమును, కప్పురపు పలుకులకు కోమలత్వము, మందానిలమునకు, మధురతయు, కలిగిన నెంత ఆనంద దాయకములో అట్లే సూరన పలుకులు ముదావహములు. సూరన కవితలు సులభశైలిలో ఈ విధంగా వర్ణింపబడినాయి. | |
| 29. | రెతు ఎద్దులు తోలెడివేళ ఈశ్వర స్వరూపుడుగా, విత్తనాలు చల్లునపుడు బ్రహ్మగా, పంటకుప్పలు వేయువేళ మహావిష్ణువుగా, అయిన రెతు ఒక్కడే ఆ త్రిమూర్తుల రూపాలను పొందగలిగాడు. | |
| 30. | కూరను ఎంత బాగా వండినప్పటికీ తగినంత ఉప్పులేక పోతే ఆకూరరుచిగా ఉండదు. అలాగే ఎంత చదువు కున్నప్పటికీ చదువుల సారాన్ని గ్రహించేశక్తిలేనిచో అట్టి చదువు నిరర్థకము. | |
| 31. | తల్లి చెప్పిన మాటలు విని దూడ పిడుగు మీద పడినట్లు, గుండెపగిలి 'అంబా' అని అరిచింది. అమ్మా! నీవెక్కడికి పోతావు ? నన్ను వదలి పులి నోట బడటానికి వెళ్తున్నావా ? సరే ఇంక ఈ బ్రతుకు నాకెందుకు ? అని దూడ వాపోయింది. ఇలాంటి జీవతమే నాకు వద్దు అని బాధ పడింది. | |
| 32. | అనుమతి నిరాకరించిన ధృతరాష్ట్రునితో శకుని ఇలా అన్నాడు. పాండవులు గొప్ప పరాక్రమ వంతులు. మేము వారికెందుకు కీడు తలపెడతాడు ? ఓ రాజ! ఒక వేళ మేము అలా చేసినా ప్రతిజ్ఞకు కట్టుబడిన ఆధర్మజుడు సత్యం తప్పునా ? అతని మాటను ఆయన తమ్ములెందుకు అతిక్రమిస్తారు ? ఇది నిజం, మామాట నమ్మండి అన్నాడు. | |
| | **సందర్భములను వివరించండి :** | 6 × 3 = 18 |
| | కవి పరిచయం | 1 మార్కు |
| | సందర్భము | 1 మార్కు |
| | వివరణ | 1 మార్కు |
| | మొత్తం | 3 మార్కులు |
| 33. | *"శరీరమాద్యంఖలు ధర్మ సాధనమ్."*<br>*కవి పరిచయం :* శ్రీ పి.వి. చలపతిరావు రచించిన 'మితవ్యయం' అను గద్యభాగంలోనిది.<br>*సందర్భం :* మానవునికి అవసరమెన ఆహారమును పొంది ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అని కవి పలికిన సందర్భము లోనిది. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | *వివరణ :* శరీరమును పోషించునది ఆహారము. శరీరము యొక్క సక్రియ పోషణకు అట్టి ఆహారమును అంతమాత్రమే తీసుకొని భుజించుట కర్తవ్యంగా భావించాలి. అని దీని భావం. | |
| 34. | *"ప్రభువులు గోరంతలు కొండంతలు చేయుచున్నారు."* | |
| | *కవి పరిచయం :* డా॥ అంతటి నరసింహం రచించిన 'భువన విజయము' అను గద్య భాగంలోనిది. | |
| | *సందర్భం :* అప్పాజీ రాయలతో పలికిన సందర్భములోనిది. | |
| | *వివరణ :* నిన్ననేగదా మనము గజపతుల నోడించి వచ్చితిమి! ఆగ జపతుల కుతంత్రముల నుండి తప్పించుకొనుట మీ ప్రతిభా విశేషమే గదా అప్పాజీ! అని భావము. | |
| 35. | *"మాటలాడ పనికలిగి వచ్చితిని."* | |
| | *కవి పరిచయం :* పింగళిసూరన రచించిన 'విన్నపం' అనే పద్యభాగంలోనిది. | |
| | *సందర్భం :* వజ్రనాభుని గూర్చి శ్రీకృష్ణుడిలో ఇంద్రుడు పలికిన సందర్భములోనిది. | |
| | *వివరణ :* వజ్రనాభుడు ఒకనాడు తనసైన్యంతో పాటు నామందిర ద్వారం దగ్గరకు వచ్చాడు. నీతోపని ఉంది మాట్లాడాలి అనిలో నికిచెప్పిపంపించుటందీని భావం. | |
| 36. | *"హృదయమున పాండవాంగన మెరియ వలదె."* | |
| | *కవి పరిచయం :* ఎఱ్ఱాప్రెగ్గడ రచించిన 'ఘోష యాత్ర' అను పద్యభాగంలోనిది. | |
| | *సందర్భం :* కర్ణుడు దుర్యోధనునిలో పలికిన సందర్భములోనిది. | |
| | *వివరణ :* నీ భార్యలు ఎంతో గొప్ప సంపదలతో తుల తూగు తుండటం చూసిన ఆ ద్రౌపది పట్టుదప్పి తనను తానే నిందించుకొంటూ బాధపడాలి అని కర్ణుడు దుర్యోధనుడుతో పలికెను అని దీని భావం. | |
| 37. | *'నేబోదు' నంచు గన్నీరు నించు.* | |
| | *కవి పరిచయం :* పిల్లల మరి పినవీరభద్రుడు రచించిన 'మమకారం' అనే పద్యభాగం లోనిది. | |
| | *సందర్భం :* శకుంతల కణ్వమహర్షితో పలికిన సందర్భం. | |
| | *వివరణ :* తండ్రివెపు చూస్తూ నేను వెళ్ళివస్తాను అని కన్నీళ్ళు కారుస్తుంది అని తెలుపుటం దీనిభావము. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 38. | *"సన్మాన వేదిక సంతాప వేదికగా మారింది."*<br><br>*కవి పరిచయం :* 'కల్పనా చావ్లా' అను గద్యభాగంలోనిది.<br><br>*సందర్భం :* కల్పనా చావ్లా ఫ్లోరిడాలోని కెనడీ అంతరిక్ష కేంద్రం నుండి దిగుతున్న సందర్భములోనిది.<br><br>*వివరణ :* ఇంకాసేపటిలో భూతలంపై అడుగు పెట్టే ఆ కొలంబియా ఆకాశంలోనే ముక్క ముక్కలైంది. ఆ అంతరిక్షయాత్రికుల కోసం ఏర్పాటు చేయబడిన సన్మాన వేదిక సంతాప వేదికగా మారింది అని తెలపడం దీని భావము.<br><br>**కవి కాలము, బిరుదము మరియు రచనలు రాయడం :** | $2 \times 3 = 6$ |
| | కవి, కాలం | 1 మార్కు |
| | బిరుదం | 1 మార్కు |
| | రచనలు | 1 మార్కు |
| | మొత్తం | 3 మార్కులు |
| 39. | *కవి :* గోనబుద్ధారెడ్డి<br><br>*జననం :* 13 వ శతాబ్దికి చెందినవాడు.<br><br>*రచనలు :* మృదు మధురమైనశైలిలో రామాయణాన్ని రచించాడు. సరళమైన కావ్యం రంగనాథ రామాయణం. | |
| 40. | *కవి :* శ్రీ దేవులపల్లి రామానుజరావు<br><br>*జననం :* 26-8-1917 వరంగల్లులో జన్మించారు.<br><br>*రచనలు :* పచ్చతోరణం, నవ్యకవితా నీరాజనం, వ్యాస మంజూష మొదలగునవి.<br><br>*విశేషాలు :* ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడెమికి కార్యదర్శిగా ఉన్నారు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | క్రింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి : | 1 × 4 = 4 |
| | ప్రతి పాదమునకు | 1 మార్కు |
| | నాలుగు పాదములకు | 4 మార్కులు |
| 41. | చదువదియెంత గల్గిన రసజ్ఞత యించుక చాలకున్న నా<br>చదువు నిరర్థకంబు గుణసంయుతు లెవ్వరు మెచ్చరెచ్చటం<br>బదునుగ మంచికూర నలపాకము చేసిననైననందు నిం<br>పొదవెడునప్పు ̄లేక రుచి పుట్టగ నేర్చునటయ్య భాస్కరా!<br>లేదా<br>ఆకాశంబును భూమియున్ పుటలు రెండందెల్ల నీ శక్తియున్<br>నీ కారుణ్యము నీ మహత్వమును నీ నేర్పాదిగా నన్నియున్<br>నీకుజ్జ్వల్ చదువంగ వ్రాసిలివి తండ్రీ! భావ గర్భంబుగా<br>నాకేమర్థముగాదు నేర్పవె, యనంతా భక్తచింతామణీ! | |
| 42. | పద్య సారాంశమును రాయడం : | 1 × 4 = 4 |
| | "అంబా" అని అరిచింది. అమ్మా! నీవు ఎక్కడికి పోతావు ? నన్ను వదలి పులి నోటబడటానికి వెళ్తున్నావా ? సరే, ఇంక ఈ బ్రతుకెందుకునాకు ? అని దూడ తల్లితో వా పోయింది. అని సారాంశము. | |
| | ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయడం : | 2 × 4 = 8 |
| | విషయానికి | 3 మార్కులు |
| | భాషాశైలికి | 1 మార్కు |
| | మొత్తం | 4 మార్కులు |
| 43. | ఓకర్షకా! నీ కృషితో ప్రాణులు జీవం పోసుకుంటాయి. లోకాలు జీవించడానికి నీకష్టమే కారణం నీవు అన్నదాతవేకాదు. అన్నమేనీవు. నిద్రలేచి, నేల తల్లిని సేవించువేళ, ప్రతిపువ్వులోను, పండులోను నీశక్తితోనిండుతుంది. ఓకర్షకా! నీవు ఈశ్వరస్వరూపుడివిగా, బ్రహ్మగా, మహావిష్ణువుగా నీవు ఒక్కడివే త్రిమూర్తుల రూపాలను పొందావు. నీవు లేనినాడు ఈ భూమండలానికి అన్నం నీళ్ళులేవు. నీవులేని నాడు భూమండలమంతా అడవిగా మారి పోతుంది. జగత్తు కంతా సుఖశాంతులను చేకూర్చి, పెంపుచేసి నీవు మాత్రం పస్తులుండెడి గృహస్థుడివి. ఓకష్టజీవి! మండుటెండలో నీకు మామిడి చెట్లు గొడుగు పడతాయి. చిగుళ్ళు | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | గాలివీస్తాయి, నీశ్రమలో రాత్రి పగలు అనే తేడా లెకుండా బ్రతుకు సపలం అవుతుంది. ఓ సేద్యగాడా! కష్టజీవి! హానికరమెన పల్లేరు ముళ్ళ పొదలను చివళ్ళ కంటాదున్నివేయి. పంటలు పండించిమాకు సంతోషాన్ని కలుగచేయి అనిదీని సారాంశము. | |
| | లేదా | |
| | రెతు శ్రమించే విధానము : వ్యవసాయ కారణమెననాగలి చేతిలో ప్రపంచమంతటిని మెమరి పించేపాటలు పాడుతూ శ్రమించే కష్టజీవి రెతు. మండుటెండలో శ్రమిస్తాడు. ముళ్ళనక, ఎండనక, వాననక, శ్రమించి పంటలు పండించి భూమండలంపె నివసించు సకల జీవరాసులకు సుఖశాంతులను చేకూర్చి, పెంపుచేసి తానుమాత్రం పస్తులుండెడి గృహస్థుడురెతు. రెతులెని భూమండలము ముళ్ళపొదలుగా అడవిగా మారుతుంది. అడవులను చేదించి ఆహార ధాన్యములను పండించినవాడు రెతు. రెతు లేనిదే మిగిలిన జీవరాశులు జీవించుట కష్టం. రెతు ఆనందమే, సమస్త జీవుల ఆనందము. అందువలన రెతు అన్నదాతవేకాదు అన్నమే నీవు అనిడా. బోటు భీమన్న కృషీవలుడు అనే పద్యభాగములో విపులంగా వర్ణించాడు. రెతులేని విశ్వం, దిక్కులేని వారుగా నశించి పోతుంది. రెతు శ్రమ ప్రపంచమంతా మరువరానిది. | |
| 44. | దుర్యోధనుని దుష్టస్వభావము : భీముడు బలసాహసములను దుడుకు తనమును దుర్యోధనునికి దుస్సహములెనవి. ఇట్టి వానితో కూడిన ధర్మజాదులు బావి కాలములో తమ రాచరికమున కడ్డు తగలకపోరన్న భావము కలిగినది. కర్ణ, శకుని, దుశ్శాసనులతో ఆలోచించి దుర్యోధనుడు భీముని అంతమొందించాలని కాలకూటము కలిగిన అన్నము అతనికి వడ్డించాడు. విష ప్రభావము చేమృతప్రాయుడెనాడు. దుర్యోధునుడు భీముని కాళ్ళు, చేతులు కట్టించి గంగలో పడవేసినాడు. గంగలోపడిన భీముడు నాగలోకమునకు చేరినాడు. అచ్చట విషనాగములు భీముని కాటు వేయగా అతని ఉదరములోని విషము విరిగిపోయి భీముడు బందములను తెంపుకున్నాడు. కుంతి తండ్రియెన శూరసేనుని తాత ఆర్యకుడను నాగముఖ్యుడు భీముని ఆదరించి సర్వవిషహరమును బలకరమెన రసమొకటి మిచ్చి త్రావించుట వలన, భీముడు ఆర్యకదత్త రసమహిమచేత నాగాయుత బలుడె సుఖముగా ఇల్లు చేరుకున్నాడు. భీమునికి దుర్యోధనుడు తల పెట్టిన ఆటలలో బలుడె సులభంగా ఇల్లు చేరుకున్నాడు. | |
| | లేదా | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | పాండు కుమారులు మంచి తెలివితేటలు గలవారు. సహజముగనే వినీతులు. తండ్రియుండ తప్పిన వారగుట చేతను, ఉన్నది పరగృహముగావునను అణిగి, మణగి మెలగుచు తాతగారికిని, పెదతండ్రిగారికిని, చుట్టాలకు తలలో నాల్కవలె అందఱిమన్ననలకును భాజనములైనారు.<br>కౌరవులకు అదియొప్పలేదు. వారు 'మహారాజు బిడ్డల' మన్న దిమాకు గలవారు. అందువలన పెద్ద-పిన్న యంతరువులను అంతగా పాటించువారుగారు. వారికి పాండవులు జ్ఞాతులు గదా! జ్ఞాతిత్వమే విరోధ హేతువె యుండరిగా పెపెచ్చువారు తమయింట, తమ కంటెను మిన్నగా మన్ననలందు చున్నారు. అదియెట్లు సహ్యమగును ? గతిమాలి మాపంచను బడియున్నయీ నిర్భాగ్యులకింతమన్ననయా ? అన్నభావము కౌరవులకేర్పడినది. దానికి తోడు చదువు సంధ్యల యందును సాము గరిడీల యందును తమకంటెవారు మేలు చేయిగా మెట్టుకు మెట్టెక్కి పోవుచుండుట మఱింత ఈర్ష్యకు హేతువైనది. ఈ విధముగా కౌరవ పాండవుల నడుమ కలహానికి దారితీసింది. | |
| 45. | **అపరిచిత గద్య ప్రశ్నలకు జవాబులు రాయడం :** (ప్రతి జవాబుకు 1 మార్కు)<br>అ) చిక్క బళ్ళాపుర సమీపంలోని ముద్దెనహళ్ళి గ్రామంలో స్థిరపడ్డారు.<br>ఆ) తండ్రి శ్రీనివాసశాస్త్రి, తల్లి వెంకటలక్ష్మి.<br>ఇ) విశ్వేశ్వరయ్య 1861 సెప్టెంబరు 15న జన్మించారు.<br>ఈ) విశ్వేశ్వరయ్యను బెంగళూరు సెంట్రల్ కాలేజీలో చదువుకున్నారు. | $4 \times 1 = 4$ |
| | **భాగ - బి**<br>**(వ్యాకరణం, అలంకారం, చందస్సు)**<br>**సరియైన జవాబును ఎన్నుకొని రాయడం :** (ప్రతి జవాబుకు 1 మార్కు) | $10 \times 1 = 10$ |
| 46. | (డి) బంగారం | |
| 47. | (బి) హరి | |
| 48. | (సి) ఉత్తరం | |
| 49. | (ఎ) ప్రోలు | |
| 50. | (డి) సరవర్ణదీర్ఘ సంధి | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 51. | (బి) సరస్వతి | |
| 52. | (బి) ద్వంద్వ సమాసమం | |
| 53. | (బి) ద్వితియా విభక్తి | |
| 54. | (ఎ) న, జ, భ, జ, జ, జ, ర | |
| 55. | (సి) స్వభావోక్తి | |
| | కింది వాటికి పద సంబంధాలు : (ప్రతి జవాబుకు 1 మార్కు) | 4 × 1 = 4 |
| 56. | త్రికములు | |
| 57. | కన్నె | |
| 58. | క్రియ | |
| 59. | సరళములు | |
| 60. | పద్య పాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి ఏ పద్య పాదమో తెలుపుము : | 1 × 3 = 3 |

| న | జ | భ | జ | జ | జ | ర |
|---|---|---|---|---|---|---|
| I I I | I U I | U I I | I U I | I U I | I U I | U I U |
| ఇరులు | నిశాస | తీభుజ | ములెక్కి | శిరమ్ము | ననిక్కి | తారకా |

లక్షణములు

1) పై పాదమునందు 'న, జ, భ, జ, జ, జ, ర' అనుగణములున్నవి.

2) పై పాదమునందు 21 అక్షరములు కలవు.

3) 1-11 అక్షరము యతి స్థానము.

4) ప్రాస నియమము కలదు.

5) పై పాదము "చంపకమాల"కు చెందినది.

| | | |
|---|---|---|
| 61. | అలంకారమును వివరించండి : | 1 × 3 = 3 |

1) ఉపమేయం : నీరజోత్కరమైన పంపా సరోవరం

2) ఉపమానం : మృదురత్నపు కంబళం

3) ఉపమావాచకం : మెయిన్ (వలె)

4) సమాన ధర్మం : కనబడుతుంది

ఉపమానోపమేయములకు మనోహరమైన పోలికను వర్ణించుట వలన ఉపమాలంకార'ముకు చెందినది.

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | **భాగ - సి**<br>**(సామెత, లేఖ మరియు వ్యాసం)** | |
| 62. | **సామెతలను వివరించడం :** | 1 × 3 = 3 |
| | సామెత విశిష్టతకు | 1 మార్కు |
| | ఉదాహరణకు | 1 మార్కు |
| | భాషాశైలికి | 1 మార్కు |
| | మొత్తం | 3 మార్కులు |
| 63. | **ఒకదానికి లేఖ రాయడం :** | 1 × 5 = 5 |
| | స్థలం, తేది, సంబోధన | 1 మార్కు |
| | విషయానికి | 2 మార్కులు |
| | ముగింపు | 1 మార్కు |
| | చిరునామ | 1 మార్కు |
| | మొత్తం | 5 మార్కులు |
| 64. | **ఒక వ్యాసమును రాయడం :** | 1 × 5 = 5 |
| | ఉపోద్ఘాతము | 1 మార్కు |
| | విషయానికి | 3 మార్కులు |
| | ముగింపు | 1 మార్కు |
| | మొత్తం | 5 మార్కులు |